# గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 | హైదరాబాదు—దక్కన్. | REGISTERED No M 2185

సంపుటము ౨ } విభవ సంవత్సర చైత్ర శు॥ ౧౪ బుధవారము (౪ ఏప్రిల్ ౧౯౨౮) { సంచిక ౮౫


## గద్వాల తాళపత్ర గ్రంథములు

(సురవరము ప్రతాపరెడ్డిగారు)

శ్రీ శేషాద్రి రమణ కవులు పైశీర్షికతో వ్రాసిన వ్యాసములో గొన్ని సంశయములు నివారింప వలెనని పత్రికవారడుగగా నీ వ్యాసము వ్రాయవలసివచ్చెను.

### సోమ భూపాలకవి

„గద్వాల సంస్థాన కవులలో సోమ భూపాలుడు రచించిన గ్రంథములలో నొక్కటియు నుపలభ్యగ్రంథములలో గానరాదు” అని కవులు వ్రాసిరి. ఇది నిజము! మఱియు సోమనాధుడో సంస్థానము వారినింతకు పూర్వమీ రాజకవి గ్రంథముల విషయమై విచారింపగా వారు కొన్ని సంగతి శ్రోత్రియుని తెల్పిరి. ఈ రాజెన్ని గ్రంథములు రచించెనో తెలియదు గాని యొక్క కళాశాస్త్రమును (రతిరహస్యము తెలుగు) దెనుగు పద్య కావ్యముగా రచించినట్లు శ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు తమ వాత్స్యాయన కామసూత్రవ్యాఖ్యలో నుదాహరించిన పద్యములవలన తెలియుచున్నది. ఈ సోమ భూనాథుడు నేటికి సుమారు ౧౫౦ సంవత్సరముల పూర్వమువాడు. ఈతని యొక్క శాస్త్రము యొక్క ప్రతి శ్రీయుత మానవల్లి రామకృష్ణకవి గారిదగ్గర నున్నది. వీరు గద్వాలలో ౧౫ సంవత్సరముల పూర్వము కొన్ని యముల్యగ్రంథములు తీసికొని పోయి నేటివరకు మరల సంస్థానమున కివ్వలేదు కారు. బహుశా వారిదగ్గరనుండి యీ గ్రంథము సంపాదించవలె ననుకొందును.

గద్వాల సంస్థానాధిపతులలో తమ పూర్వులు [illegible] శ్రద్ధవహించినవారు కారు. శ్రద్ధయుండిన [illegible] సోమభూపాలుడు మొదలగువారి రచనలు

యుండెను. శ్రద్ధయుండిన కూర సోమనాద్రి కింద బాలవారు ప్రాపునేల పొందుదురు. ఇంతవరకు సంస్థాన చరిత్ర యథార్థ చరిత్ర రీతిగా నేల వ్రాయబడలేదు? మఱియు నీ సంస్థానమునకే పూడూరు అను గ్రామమున చరిత్రకారులు మెచ్చుకొనునట్టి జైన శాసనములును, హావెల్, ఆనంద కుమారస్వామి గారు మొదలు యోగ్యులచే వర్ణింపబడిన బౌద్ధ జైన విగ్రహములును న్నవి—కాని శాసనములు బండ్ల బాటలలో బడియున్నవి. విగ్రహములు దేవతాపురేశ మూర్ఖజనులచే నశ్రాదరము పొందుచున్నవి.

### “ఇంకా నెన్నియో తాళపత్రములు”

ఈ సంస్థానమున నింకయు నెన్నియో గ్రంథములుండవచ్చును అని శ్రీ శేషాద్రి రమణకవులు వ్రాసియున్నారు. అవును అనేకములున్నవి. రమారమి ౩౦౦ తాళపత్ర గ్రంథములింకను యుండవచ్చు. కాని యవన్నియు ముద్రితములని నాకు తోచెను. నేను పొరపాటుపడి యుండవచ్చును. మహోపకారి శ్రీ కవులవంటి వారచ్చట పరిశోధింప ననుజ్ఞ పొందిరేని సంపూర్ణముగా సంశయము నివారణమగును.

### భార్గవ పురాణము

దీని గ్రంథకర్త సోమరాజని తెలిపియుంటిని. „గోపాలపుర సంస్థాన ప్రభువులలో నీ కవి యొక్కడని కవులూహించిరి. అగునో కాదో నేను చెప్పజాలను. ఆశ్వాసాంత గద్యమునిం దుదాహరించెదను. అదిట్లున్నది „ఇది (భార్గవ పురాణము) శ్రీమద్రాజగోపాలకృష్ణ కరుణాకటాక్ష వీక్షణాలబ్ధ పాండిత్యధురంధరుండగువాని మండల్య ఖండ సామ్రాజ్య ధౌరేయ ప్రసన్నకర్తా కృత పటుహోరభారాధన విపరీత చరిత [illegible] కవిత కోలాహల నామ ధ్వజాంక కనకపురీ కృతిసింధురాజ కృత [illegible] వంశపయో

రాణివారరాకాసుధాకర పీతాంబర నాయక పౌత్ర రమణ భూపాలకపుత్ర లక్ష్మమాంబా గర్భశుక్తిముక్తాఫలరాయ సుబుధ నాయక కోవిదాన సౌందర్యలతసుముహాయక బహిరిహామ. నాయక ప్రణీతంబైన భార్గవపురాణంబునందు తన వంశవర్ణనములో తన గ్రంథమును „ నాగినగిరియందధివసించి మరపురంబున వెలయుచున్న శ్రీవేణుగోపాల మూర్తికి కరతలము” చేసినట్లు వ్రాసికొని నాడు. ఇంతకన్న నెక్కుడు విషయములిం విషయములిచ్చటను ఇందు పెక్కయ్యు యలంకారములను గద్యను వ్రాసికొనిన యిబ్బడిపోయి నిజ్జై జగద్విదితుడైయుండి యుండును!

### నరసింహ పురాణము

ఇది చరిగొండ ధర్మన్న కవికృతము దీనిగద్య యిట్లున్నది „ఇది శ్రీ బొరిగ కవుల నృసింహ పరప్రసాద కౌశ్యపగోత్ర పవిత్ర తిమ్మయామాత్య పుత్ర రంగనాహ్వయ సహోదర ధర్మయ నామధేయ ప్రణీతము” ఇక్కడి గ్రంథమాదిలో నాలుగైదు పుటలు చిరిగి పోయినవి. ఇదం తెలి ప్రకాశ పి యమునకు గద బహుశ. ఒక పద్యము దాహరింతును

„ఉ॥ దేవ మహానుభావ, జగ
దేక సుశోభిత గర్వగర్వితా!
కావిరిని పృష్ఠనాకను
గానక యుక్తి సుకామరేతా!
కావలె యుక్తిరిప్ప కొలత
గైకొని నాకిక నేమిబుద్ధి,
రాజీవదళాక్షు, మీచరణ
సేవకుగా కృపజూచి కావవే!!”

### బలభద్ర చరిత్రము

„కవి తెలగవంశ వినుతు తోమన్నది” అని కవులు వ్రాసిరి. కవితాకర్త తన గ్రంథమందిట్లు తన వంశము విశదముగా వ్రాసికొని యున్నాడు.

ఉ॥ అంచు మహామహులే భుజుం
లాభిక గౌర్య విలాసమూత పరి
ప్రకసనసంన వ్యాప్తులుం
కార్యం కొనసాగిలన ప్రకటా
మదకసుధీమురంధ బు
మానితమానస వైజ్ఞ్యగుల్
కొండలు గల్గిర బిజ
గోత్రము స్పష్టపరించ నక్షత్ర॥

ఇంకలి గమనయున్నన్ని ... ఇది ... సమస్యల
పెద్దలు ... ప్రసాద లక్ష్య సమస్యలతో ... సమస్యలు
కనుమాధురంబు లక్ష్యభాషా ... ప్రకటించు ...
వాల్కోల శత ... సాంగతా
తాకొసు ... ప్రకటించి ...
చొరగి ... పలుకులు ... ॥

స్వరూప్రకాశ వ్యాకరణములు వ్రాసి ... నున్నది.

# సాభిప్రాయములు

---

## శ్రీ కేసరి ... వరులు

---

### తెనుగు పత్రిక


... తెనుగుపత్రిక మా తెలంగాణము ... వ్యాపము ప
త్రికా ముఖమున జరిగించుట పత్రికా స్వామ్యసార్థక్య
ము తెలుపుచున్నది. ఇదివఱకు పత్రికను ముద్రించు
వారును ప్రకటించువారు మహమ్మదీయులే కాబట్టి
పత్రికా ప్రచారమునకు ... కలిగినది.
కార్యనిర్వాహకులు కాకతీయ గ్రంథమాలను తెనుగు
పత్రికకు ఉపకరించుచు కొన్ని ముద్రణాలయము గా
నుంచి ప్రయత్నించు చున్నారు. స్వంత ముద్రణాల
యము ఏర్పడిన పిదప పత్రిక స్వామ్యముగా నూతన వి
షయములతో నలువది గంటల ... తెలుపు
... వ్యాప్తి ... పత్రికా ప్రచారమును
... పత్రికా ప్రచారకున్ని
... చున్నారము ... పత్రిక
... వ్యాపకరము

### పరిశోధనము

నిజాము ప్రభుత్వమువారు శాసన పరిశోధనము
నకు ఒక శాఖను స్థాపించియున్నారు. అందు కొన్ని
మాంధ్ర శాసనములను గూర్చి ప్రయత్నించ వలెను. ఇప్పు
డు కార్యనిర్వాహకులు ఆంధ్ర శాసన ప్రకాశములతో
పరిచయము చున్నారు. ఆంధ్రదేశ మధ్యమున బరిచే
యుటకు ఒక దక్షిణ ప్రచారకులను ప్రభుత్వము వారు
నియోగించినచో చారిత్రక విషయము లనేకములు ప్ర
యొగ పడుటయు ఆంధ్ర చారిత్రము సమగ్ర మగుట
కును అవకాశము కలుగును. ఈ విషయములో బరిచే
యుటకు ధనికులు వారికి విన్నపములంపి కార్యదీ
క్షగల యువకుల నామములు సూచించుట యుక్తము
ని మా అభిప్రాయము.

### సంవత్సరాది భిక్ష

నిజాము రాష్ట్రము అంతటను ఆంధ్ర కేంద్ర
సంఘమొక్కటే యీ ఆంధ్ర వ్యక్తిత్వద్యోతకమగు
పండుగ ఈ సంస్థను జాలిచాలకపోయి తెను. పరిశో
ధన శాఖను గూడ ధనలోపము. దొరతనము వారి
నిర్బంధనములచే సమావేశము లాగుటచే సానుభూతి
పరుల ప్రజలకు అభిమానము తగ్గినది. ఇప్పుడును కాల
పరిస్థితులు తేర్పడినవి. దొరతనము వారు పశ్చాత్తాపము
తొలగించిరి. కేంద్రసంఘ సభలు ... జరుగ నున్న
వని కనుపించు చున్నది. కేంద్రసంఘ సమావేశము
జనులలోగల కొంత ధనము సేకరించి ఆర్థికముగ యేర్ప
ఱచుట యువకులు ధనమున్నదేమి యభివృద్ధి కార్య
ములు జరుపవచ్చును. ఇందులకై సంవత్సరాది భిక్ష
కేంద్రములు పెనువలో స్వల్ప ప్రయత్నము వలన ధన
ము లభించును. ఈ ధనము ప్రకృతము స్వల్పమైనను,
ప్రజా సముదాయమున మనస్సు తత్వము త్యాగ
బుద్ధిని యుపయోగము బోధపడును రంజాను నెల



## పీటర్ అయిల్ ఇంజినులు

వ్యవసాయిక, పరిశ్రామిక కార్యములకును, ఎలక్ట్రిక్ కరెంటు నుత్పత్తి చేయుటకు నుపయోగించును.

1½ నుండి 2000 హార్సు పవరు గలవి. మరియు స్టాకునుండి తయారు చేయబడిన

### పోర్టబుల్ పంపింగు సెట్సు

సింగిల్ టు స్ట్రోకు సైకిలు—సైజులు 5, 8, 12, 18, 24, 36 హార్సు పవరుగలవి.

కంబస్చను చెంబరులో వాల్వులుండవు.
ఒకను స్ట్రోకు ఇంజనులవలన సక్రమ గమనములభింపవు.
మిక్కిలి లాభకరము. అత్యుత్తమమగు ల్యూబ్రికేషను.
పెటర్ ఫ్లెమెంటు కోల్డు స్టార్టరు మూలమున యింజను చలిలో కూడ వెంటనే పని చేయును.
నిపుణుల పరామర్శ్మ అవసరములేదు. చౌక వంటచెఱకు.

వస్తువులు వెంటనే పంపబడును, నిజాం రాష్ట్రమంతటికి ఒక్కరే సబేజంట్లు.
వెలయు మొదలగు వివరములకు వ్రాయవలెను.

## హైదారాబాదు జెనరల్ ఏజెన్సీ

బులిటను బిల్డింగ్సు, సికింద్రాబాదు.

**Branch Office**
**African Munzil,**
**BEZWADA.**

**Hydarabad General Agency,**
**Bulletin Buildings,**
**SECUNDERABAD.**

వులు ఇంకను నాయకుని పర్యటనమును సంవత్సరాది యను కూలముగా నున్నది.

### తాళపత్ర గ్రంథములు

కుంబాపురము గోపాల కృష్ణకవి రచించిన శ్రీకృష్ణ జన్మఖండము అను పద్యకావ్యము ప్రత్యంతరము మెదకు మండలములో పరిశోధనము చేయుచుండ లభించినది. ఇది యిప్పుడు కృష్ణరాయ గ్రంథనిలయములో నున్నది. గ్రంథము పందలి భాగములు కొన్ని చెదలు పురుగుల పాలైనది. అందుచే ప్రత్యంతరము లభించువరకు యీ యమూల్య గ్రంథరాజమును ముద్రింప నవకాశము లేదు. ఆంధ్రసోదరు లెవరేని తెలిసినచో నిజామురాష్ట్రకవి జీవితము తెలుపుటకును తమ యొద్ద నున్నచో ప్రత్యంతరము దయచేయుటకును ప్రార్థితులు.

### గ్రంథాలయ మందిరములు

హనుమకొండ గ్రంథాలయ మందిరము గోడలు మాత్రము లేచినవి. పైకప్పు వ్యవహారము పీలలో నాగియున్నది. పుర ప్రముఖులు తొలుత యీవిషయము లో శ్రద్ధగొని సరస్వతి దయాపాత్రులగుట కర్తవ్యము. వరంగల్ శబ్దాను శాసన గ్రంథాలయ భవనము జీర్ణమై యున్నది. వర్షాకాలమున గ్రంథములు గూడ తడియు చున్నవి. నూతన గ్రంథ నిర్మాణము పదివేల రూపాయలతో జరుప వలెనని చందాలకు తిరుగ దాదాపు నాలుగైదు వందలకు పైగా స్వల్పకాలములో వాగ్దానములు జరిగినవి. ప్రయత్నము కార్యరూపము దాల్చినచో త్రిలింగ రాజ్య ప్రధాన స్థానము గొప్ప నాగరకత చిహ్నము నిలుపు నటులగును. కావ్య నిర్వాహకస్వర్గము వారితో నిర్మింపబోవు భవనమునకు పోతన మందిరమని పేరిడి వర్ధంత్యుత్సవములు జరుపుట యని సరకుని విన్నవింపగా సంతోషముతో నంగీకరించిరి. ఈ గ్రంథ నిలయమువ్యాయములోనే ఆంధ్రసేవా రూపముగ తెనుగు పత్రిక కాకతీయ గ్రంథమాల స్థిరరూపము దాల్పగలదు.

### గోనవంశము—సూర్యవంశము

రెడ్డికుల నిర్ణయచంద్రిక గ్రాయునప్పుడు పెద్దమందడి వెంకటకృష్ణ కవిగారు బూదపూరు శాసనము మాకు జూపి తాము దానిని స్వయముగా ఎత్తి వ్రాసికొంటిమనియు చెప్పి "శ్రీగోనవంశ రాజశేఖరరు ప్రభవాంబో" అను శ్లోకము ఆంధ్రుల చరిత్రము మున్నగు వానిలో తప్పుగా బడినది. ను శ్రీసూర్య వంశ అని శిలపై గలదని వారు చెప్పిరి. వారిమాటలు విశ్వసించి ముద్రిత గ్రంథములో "సూర్యవంశ" అను పాఠాంతరము సంగతియు గతి సంపత్సరము వేసవి సెలవులో బూదపూరు పోయి శాసనము చూడగా అందు శ్రీగోనవంశ అనియే యున్నది. దానికి మేము దీసిన అచ్చులు హైదరాబాదు పరిశోధన శాఖవారి నద్దనున్నవి. కృష్ణకవిగారి వలన నొందిన యీ ప్రమాదము నెడ ఆంధ్రలోకము మన్నింప గోరెదము.

---

# హైద్రాబాద రాజ్యాంగ సంస్కరణ సంఘము

## బట్లరు కమిటీకి సమర్పించుకొనిన విజ్ఞాపన పత్రిక

దిగుమతి పన్నుల రద్దు, శాసన సభా ప్రాతినిధ్యము, వాక్స్వాతంత్ర్య, పత్రికా స్వాతంత్ర్యము, అత్యంతవసరము. మచిలీ పట్టణ రేవు రాష్ట్రమున కనుగ్రహింపవలెను.

ప్రజా ధనమును లక్షలకొలది విదేశముల కంపరాదు

---

హైద్రాబాద స్టేటు రిఫార్మ్ అసోసియేషను యొక్క యధ్యక్షుని యాజ్ఞానుసారముగా, కమిటీ సభ్యుల విచారణ కొఱకై క్రింది మహత్వపు విషయములను నేను తమ యొద్ద నివేదించు కొనుచున్నాను —

విదేశమునుండి యీ దేశములోనికి వచ్చు దినుసులపై మఱియు ఉప్పు మొదలగు నావశ్యకములగు పదార్థములపై బ్రిటిషు ఇండియాలోని ప్రజలకు దిగుమతిపన్ను, ఎగుమతి పన్ను లీయవలసి యుండును. పరోక్షముగనైనా యిబ్బడి ప్రజల కళ్యాణము కొఱకే వెచ్చింప బడునని యెంచి బ్రిటిష్ హిందూ దేశములో నా పన్నులను క్రమమైనవేయని సమర్థింప వచ్చును. కాని హైద్రాబాదు సంస్థానములోని ప్రజల విషయమై విచారించినచో వారికీపన్నుల లాభమే గాక టారిఫ్, కరోడుగిరి మున్నగు వాని భారము గూడ వహింపవలసి యున్నది. బ్రిటిషు ఇండియా ప్రజల పన్నుల భారమును ఈరాష్ట్రప్రజల వానితో పోల్చి చూచినచో నిక్కటి వారికవి యెక్కువ భారముగ నున్నవి. సంస్థానికుల యొక్కయు, సంస్థానముల యొక్కయు నున్నవాటి కొఱకై కొఱకమును రాజ్య వ్యవస్థలోని యొక గొప్ప లోపమును, అనుటకు సంశయము, కమిటీ దీని విషయమై శ్రద్ధ వహించుటకు సూచించుచు, వారీ లోపమును తొలగించు నేదైన మార్గము నవలంబింతురని యీ అసోసియేషను వారు నమ్ముచున్నారు. బ్రిటిషు ఇండియాలోకటివపన్నులకు సంస్థానవాసుల కేవిధముగు ప్రతి ఫలమును దొరకుచుండనందున నిట్టి లోపమును సాధ్యమైనంత త్వరలో తొలగించు టత్యవసరము.

ఒక కాలమున మచిలీ పట్టణమును బందరు మన హైద్రాబాద స్వాధీనములో నున్నప్పుడాంగ్ల దేశములనుండి తెచ్చు సరుకులపై పన్ను చెల్లింపక నే యిచ్చటికి తెచ్చుటకు వీలు కలిగి యుండెను. కాని యీ బందరు మన చేతినుండి పోయినప్పటినుండియు హైద్రాబాదులోనికి దెచ్చు దినుసులు వానిపైనను ఉప్పు మొదలను బ్రిటిషు కరోడ్గిరి, మఱియు ఎక్సైజ్ పన్నులు సంస్థాన వాసులు చెల్లింపవలసి యున్నారు.

కాఠియావాడులోని కొన్ని చిన్నచిన్న సంస్థానములవారు కూడ తమతమ బందరులను గలిగి బ్రిటిషువారి కేవిధమగు పన్ను నేగాని చెల్లింపక పరదేశమునుండి దినుసులను దిగుమతి చేయుచున్నప్పుడు హైద్రాబాద సంస్థానము మాత్రము పూర్వమునకై మచిలీ పట్టణము బందరు నేల యుపయోగించుకొన రాదో కారణము తెలియదు.

బ్రిటిషు ఇండియా బందరులలో పరదేశముల నుండి దిగుమతి యగు దినుసులపై విధింపబడు పన్నుకు, అవి హైద్రాబాద సంస్థానమునందు వ్యయబడు నదైనచో దిగుమతి పన్ను స్వరూపము ప్రాప్తించు చున్నది మఱియు నిట్టిపన్ను గ్రామాంతర సంవత్సరము వంగు జరిగిన తిరుగాను (సమాధాన పత్రిక) ప్రకారము విధించుటకు వీలులేదు. ఈ సందర్భమున కాశ్మీరము బ్రావన్కోరు సంస్థానములు గమనింప దగినవి, కాశ్మీరము, మఱియు మఱికొన్ని సంస్థానములలోనికి పోవు దినుసులపై బ్రిటిషు ఇండియాలో వసూలు కాబడిన పన్ను అంశములు ఆయా సంస్థానములలోనికే తీసుకొని పోయినట్లు మరాఫు వినంతనే వానిపై విధింపబడిన పన్ను ఆయా సంస్థానములకు వాపసీయబడును. ఈ పద్ధతియే హైద్రాబాద విషయమున గూడ నవలంబింప బడవలయును.

కమిటీ శ్రద్ధ వహింపవలసిన రెండవ ముఖ్య విషయమేమన బ్రిటిషు ఇండియాలోని రెండు శాసన సభలయందును హైద్రాబాద సంస్థాన పక్షమున తగినంత మందిని ప్రతినిధులుగా బంపునధికారము కావలయుననుట. బ్రిటిషు ఇండియా ప్రజల వలెనే సంస్థానపు ప్రజలను గూడ బాధ్యమందుటకు బ్రిటిషు ప్రభుత్వమువారు సంపూర్ణముగా నొప్పుకొని, ఆ ప్రకారముగా శాసన విషయములందును, ప్రభుత్వోద్యోగములందును నెల్ల నిర్బంధములను తొలగించు చున్నారు ప్రాతినిధ్యము లేనిచో బన్నులను గూడ వేయు అను తత్త్వము సర్వమాన్యమై పోయినది. బ్రిటిషు ఇండియా యొక్క ధనాగారములోనికి హైద్రాబాద సంస్థానము నందలి ధనము నానా ముఖములబోవు చుండుటవలన సంస్థానపు ప్రజలకు కేంద్ర శాసన సభయందు ప్రతినిధిత్వముండుట న్యాయసిద్ధము. బ్రిటిషు ఇండియా ప్రజలందును సంస్థానపు ప్రజలందును పరస్పర ప్రేమ భావమును బుట్టించుట కిది తోడ్పడుచుండును, దీనివల్ల తుది కీస్వరమును హితమే చేయును. దేశీయ సంస్థానముల రాజ్యవ్యవస్థతో సమానముగా జేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. పైన సూచింపబడిన విషయముల వలన ఈ ప్రీతోద్దేశములు నెరవేరుటకు సహాయము లభింపగలదు. కమి

టీక పై సంస్కరణముల నిష్ప్రయోజనత్వమును, మహాత్మా ముసు తెలిపి, నాభా మహరాజుగారి విషయమై వి చారణ చేయవలెనని యీ అసోసియేషనువారు నమ్ముచున్నారు

కమిటీ శ్రద్ధగా చదువుటకై యీ అసోసియేషను నివేదించనున్న దేశీయ సంస్థానముల విషయమై యున హిందూ దేశ రాజ్యాంగము గుర్తించిన యుంటేగ్ చెమ్సుఫోర్డు నివేదిక యొక్క పదవ యధ్యాయము చివరను చెప్పబడిన విషయమే! వివిధ సంస్థానములవారు దేశ కాలపాత్రము లననుసరించి తమ పరిపాలనా విధానమును బ్రిటిషు పరిపాలనా విధానానుసారముగా సంస్కరించుకొనుటయే యని బ్రిటిషు దొరతనము వారు తమ కోరికను వెలిబుచ్చి యున్నారు

ఆ కోరిక ప్రకారము సంస్థానాధిపతులు సంస్థానముల రాజ్యవ్యవస్థను ప్రజాభిప్రాయమునకు ప్రాధాన్యత గలదానిగా నొనర్చవలయును. హైదరాబాదు సంస్థానమన్ని వైపులను బ్రిటిషు ఇండియా చేత నావరింపబడియున్నది కనుక నచ్చట సాగుచున్న విధానములకు నవాబువారి రాజ్యాంగమును సరిపోల్చి వ్యత్యాసము గాఢముగా నున్నది. ఈ సంస్థానమీ విషయమున నిర్లక్ష్యముగా నుండుట తప్పని యెందరో దయానిధులగు మహాప్రభువులీ గతములో ఘనుగారు (సెకెటరీ ఆఫ్ స్టేటు సంబంధించిన క్రింద) నొక ఫర్మానా జారీచేసి సంస్థానపు పరిపాలనా విధానము ప్రజాభిప్రాయమునకు ప్రాధాన్యత వహించునట్లుగా జరుగవలయును, పరిపాలనా విధానమున జనుల కెక్కువ స్వాతంత్ర్యము కలిగించవలయునను తామభిలాషగా కోరుచున్నట్లు వెల్లడించిరి. ఈ సంస్థానముయొక్క చాలకాలపు ఫర్మానా నొకటి అప్రకటితముగా నుండవలెనన్నట్లును, సర్కారుముగా నమూనలో బెట్టుచు నట్లును జారీచేయుట సంస్థానమునకు గొప్ప గల ప్రతిష్టకే ముఖ్య కర్తవ్యమై యున్నది. ఈ విషయమును గూర్చి అసోసియేషను వారంతయు పూర్వము నిజాం ప్రభుత్వమువారు కల్పించిన దాని యొక్క ప్రతినొకదానితో కమిటీవారి సమ్ముఖమునకు తెచ్చి కమిటీ ఈ సంగతిని జూచుకొని సంస్థానమునందు నిర్మాణము ప్రజాభిప్రాయమునకు దగిన విధమున ప్రాధాన్యత గలదిగా నుండునట్లు చేయుటకు సిఫారసు చేయుదురని నమ్ముచున్నారు

---

## డికెట్టు

### ఎ

లోక రహస్యములను కనుగొను యంత్రము

దీని యుపయోగము తెలియనంత వరకే మాయ

కృష్ణ కోవిందుగారి దీని యుపయోగము తెలియక నే

యీ యంత్రమును పొంది నీవు తెలిసికొన వచ్చును నీ వెనకను

ముందును నీకు తెలియకనే జరుగు విషయములను పిక కొలమునందే దీని మూలమున తెలిసికొన వచ్చును నీకు తెలియకుండ నిన్ను వెంబడించు వచ్చువారిని నీవు తిరిగి జూడకనే దీని గాని తెలిసికొనవచ్చును దీనితో పలుగురు గంగులతో చేయబడిన పకటించిని ఫోటోగ్రాఫు పటములు అందమైనవి నాలుగు పంపబడును దీనిధర రు 2-౮-౦ లు పరదేశములకు వి పి మూలముగా పంపబడవు గాన పైకము ముందుగానే పంపవలెను

పాటిను ఎంపోరియుం, ౭ టి మద్రాసు.

---

# మూడుగాసుల పత్రిక

తపాలశాఖాధికారులు! గమనింపుడు!!

## అలంపూరు టప్పామున్షీగారి చర్యలు

శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి

అయ్యా,

మేమింతవరకు పత్రిక మాకు సరిగా పత్రిక చేరుట లేదని విన్నవించుకొని యుంటిమి కాని కామింతవరకు దీని విషయమున నేమియు చర్య తీసికొనక పోతిరి

ఒకతూరి మేము అలంపూరులో స్వయముగా టప్పామున్షిగారిని పత్రికకదా నేలపంపరని విన్న వించుకొనగా వారిట్లు సెలవిచ్చిరి

"మీ పత్రిక మీద మూడు దమ్మిడీల బిల్లయి యంటించు చున్నారు. టప్పా జవాను మూడు గాసుల పత్రికకై ఆయుదార కోసులు ఎట్లుపోగలడు? మరియు తపాలశాఖాధికారులు ప్రత్యేకముగా ప్రతి గ్రామమునకు కొగితము, జాబులు, పత్రికలు ఎనిమిది రోజుల తపాలబిళ్లల విలువకన్న తక్కువ యుండిన నా గ్రామమునకు పోవలసిన పనిలేదు. ఇంతకన్న తాసన ముండగా మూడు పాయిల పత్రికకై గ్రామములలో నెట్లు పోవును? మీ పత్రికలను సెలవొక్కతూరి షికాయతు లేకుండ పంపుడు. కావున మీరు మాటిమాటికి షికాయతు చేయవలసిన అవసరము లేదు. ఎవరైనను కజానాకు ప్రతి సంవత్సరము పది యైదురూపాయిలు ఇచ్చుచుండిన షికాయతు లేకుండా మీ పత్రికలు పంపబడును"

ఈ ప్రకారణి మున్షీగారు మాట్లాడ దొడగిరి ఇట్టి తీరిచెప్పులు వింద్యములు మున్షీగారు టప్పా జవాను పెద్దను మెట్టాలు గుడ్డెటు గుర్రముగా తెలినన్నట్లు సెల వెలిప్పక కొకతూరి మా గ్రామాలపై టప్పా జవాను సాహెబులవారు తప్పుకపోవుచుండుట మా టిమాటికి టప్పావారిని గురించి షికాయతు చేయుట మాకు సిగ్గుగానున్నది. ఈ విషయములో తామ చర్య తీసికొని టప్పా అధికారిగారికి (నాజం సాహెబు గారికి) తగ సిఫారసు నకలొకటి పంపి చర్యతీసు కొనమని చెప్పగలరు

దీని విషయములో నెట్టు జరుగవలసిన దాకు పత్రికలు ఇంక పంపకుడు మరల మరల మేము తమతో షికాయతు చేసికొనకుండ చేయగలరని నమ్ముచున్నాము

ఇట్లు

౧ ఎద్దుల రామిరెడ్డి
(ఎటికెలపాడు)

౨ మేనేజరు లక్ష్మీనారాయణ
జిన్నింగు ఫ్యాక్టరీ

౩ రామచంద్రారెడ్డి

౪ రామిరెడ్డి పటేల్

కలుగోట్ల

మరియు నితరులు

(౧౪ అర్ది బెహిష్తు 38 ఫసలి)

---

# మౌలానా షౌకతలీగారి సందేశము

ఖద్దరు ధరించుడు

హైదరాబాదు దక్కన్‌లో స్థాపించిన భారత ఇండస్ట్రియల్ కంపెనియొక్క మేనేజింగు డైరక్టరగు వై. అంజయ్య బి.ఏ. గారు హైదరాబాదునకు విజయము చేసియున్న మౌలానా షౌకతలీ సాహెబును అతి పూర్వ గౌరవ తేదీని దర్శించిరి. వారికి మౌలానా సాహెబు ఈ క్రింది సందేశమును వ్రాసి చెసిరి

"దక్కన్ లో పెద్దతో వచ్చినదే స్వదేశి వస్త్రముల కొఱకు నిజ జీవితమును వినియోగించుచున్న శ్రీ వై. అంజయ్య బి.ఏ. గారిని కలిసి సంతోషమును గలిగికొంటిని. ఆత్మగౌరవముగల ప్రతిహిందూ దేశీయుడును, ముఖ్యముగా ప్రతి మహమ్మదీయుడును విదేశివస్త్ర నిషేధ మొనర్చి ఖద్దరు వస్త్రములు ధరించవలయునని నాకోరిక. మహమ్మదీయుల మరియు మనము కడుబీదవారము. కావున మన వ్యయములను తగ్గించి మన బిడ్డల విద్యకై కొంత విత్తమును నిలవచేయుటకు మనము ఖద్దరు వస్త్రములు స్వీకరింపవలయును. ఈ కంపెని యభివృద్ధి విషయమై సాయమొనర్చుచు కమ్మిషను కొన్ని షేర్లు వాటాలైనను పుచ్చుకొనవలెను. నేను నా మహమ్మదీయ మిత్రులను ప్రార్థించుచున్నాను, నా ప్రార్థనకు కొంతయైన ఫలితము కలుగగలదని యు, మహమ్మదీయుల నుండిగూడ యీ సంఘమునకు మంచి ధన సహాయము గలుగునని యు నా తలంపు!!"

షౌకతలీ

---

# గ్రంథస్వీకారము

విభవసంవత్సర పంచాంగము

సం ౧౦— సిద్ధాంతులు సంగమేశ్వర సిద్ధాంతిగారు ఏలూరు శ్రీరామతీర్థము జోగిపేట, అందోలు తాలూకా మెదకుజిల్లా

ఈ పంచాంగము కృష్ణజ్యోతిలో నంబూ జారము ఇంతేకాక విషయము లతోపాటు అంతర్దశాచక్రము, సూర్యోదయాస్తమయకాలనిర్ణయము, ఆరోగ్య శాస్త్రము, నిత్యతారా సమ్ముఖ చంద్రునంశు వారి గ్రహణములన్నాగ చక్రము మున్నగు నవేక విషయములు సంగ్రహింపబడినవి. గ్రంథాలయములు మున్నగు వంటలకు అరణాచీటీలు పంపిన ఉచితముగా పంపబడునని గ్రంథకర్తగారు తెలుపుచున్నారు

---

# రత్నగిరి

సాహిత్య, మత, సాంఘిక, రాజకీయ, చారిత్రిక, వైజ్ఞానికాది వివిధ విషయములగూర్చి వ్రాతలుంచును. రెడ్డి సంఘముయొక్క పూర్వ పురోన్నత్యమును వెల్లడిసేయును. ఆంధ్ర, కర్ణాటక, ద్రావిడ రాష్ట్రములందలి రెడ్ల సాంఘిక విషయములను గూర్చి చర్చింపబడును. చందా. సం॥ రు॥ 3

కన్నెల్లి మునిరెడ్డి సంపాదకుడు,

కాళినాయకనపల్లి,

బెంగళూరు (సిటీ)

# హనుమకొండ

(స్వకీయ విలేఖరి)

## ఈద్గాలో సమాజు

త్రాగుటకు మంచి నీరు లేదుగాని, దూరశ్రవణయంత్రము గలదు
బీదలనుండి పన్నులు లాగుదురు గాని ధనికులను విడచిపెట్టుచున్నారు.
కన్యావిక్రయ వ్యాపార ఫలితములు.

రమ్జాను సెలాంతమున పండుగ నమాజు మహమ్మదీయులలో ముఖ్యమైనది. ఊరి వెలుపలి భాగమున ప్రత్యేకముగా కట్టబడిన ఈద్గాయందు గొప్ప సమావేశము నమాజు నిమిత్తము జరుగును. మామూలు ప్రకారము అతి వైభవముతో ని సంవత్సరము స్థానిక మహమ్మదీయు లందరు ఈద్గాయందు సమావేశమైరి. ఇట్టి సమయములందు సాహెబ్ జిల్లా తాలూకాదారుగారికి ప్రత్యేక గౌరవము జరుగును. అధికారు లందరు ముఖ్యముగా పాల్గొనెదరు. పైప్రార్థనాది కార్యములు జమాయతు [సంఘము]గా జరుగుట ఉత్కృష్టమని యెంచబడును. నమాజు జరిగిన పిదప వాలి మౌల్వీ అబుల్ ఖైరు సాహెబు వకీలు ఈద్గాయొక్క ప్రాధాన్యతను సూచించి నిరతపూర్వము తాము సూచించిన ప్రకారము జరిగిన అభివృద్ధులను తెల్పి ఫరష్ కై చందా ద్రవ్యము ప్రోగుచేయుటవసరమై యున్నదని మనవిచేసిరి. ఈ విషయమును ఖండించుచు మౌల్వీ అబ్దుల్ రహీం సాహెబు ఈద్గాలో సంవత్సరమునకు రెండు పర్యాయములు మాత్రమే సమావేశములు జరుగుననియు సంవత్సరము పొడవున ని ఫరష్ అనవసరముగా నుంచబడుననియు దీనికంటె గ్రామములోని మసీదులందు కావలసిన వానినిగురించి ఆలోచించుట మంచిదనియు సూచించిరి. తాలూక్దారు సాహెబుగారు దీనిపై వాద వివాదములకిది సమయము గాదనియు పండుగనాడు సంతోషముతో నందరు పాల్గొనవలెననియు హితముగరపి … రూపాయల చందా నను గ్రహించిరి.

### ఈద్ ములాఖాత్

జిల్లా కచ్చేరిలోని హిందూ మహమ్మదీయోద్యోగులందరు ఈద్ ములాఖాత్ కై తాలూక్దారు సాహెబువద్దకు వెళ్లిరి. శ్రీవారు వారి నందరిని యథోచితముగా సన్మానించి హిందూ మహమ్మదీయులకు ప్రత్యేకముగా అల్పాహార విందొసంగి గౌరవించిరి. వీరు తమ క్రింది యుద్యోగస్థుల యెడ జూపిన కరుణ ప్రశంసనీయము.

### మంచినీటి వసతి

తాలూక్దారు సాహెబుగారి శ్రద్ధా ఫలితముగ కొన్ని సంవత్సరముల క్రిందట మంచినీటి నల్లాయొకటి శ్రీవారి బంగ్లాయొద్దనే నిర్మింపబడినది. ఇచ్చట ఊరి స్త్రీలందరు బిందెలనుచేతంబూని రాత్రింబవలనక మంచినీరు తీసికొని పోవుచుందురు. ఇచ్చట జాతర వలెనే యుండును. ఒకసారి ఈ మార్గమున బోయిన క్రొత్త వారైనను నింత గ్రామమునకొక నల్లా చాలదని సులభముగా గ్రహించవచ్చును. గ్రామములో స్త్రీలు మంచి నీటికై పడు నిబ్బంది నింత కాలమైనను నివారణ కాలేదు. లోకలుఫండు కమిటీ వారైనను ని విషయమును తలపెట్టిన పాపమున బోలేదు. తాలూక్దారుగారు తమ బంగ్లాయొద్దనొక దానిని నిర్మించిన పుణ్యమును గట్టుకొనిరి గాన పలుచోట్ల నిట్టివే యవసరమని లోకలుఫండు కమిటీ సభ్యులు ఊహించిరి. వారేమి చేయగలరు. నియోగి బ్రాహ్మణులొకరిద్దరు బండికొక … ఉదయ మారు గంటలనుంచి సాయంకాల మారు గంటలవరకు గ్రామమంతయు బండిలో నీరు దీసికొనిపోయి సప్లయి చేయుచున్నారు. కీర్తి మూలమున గంగా భగీరథ సమానులగు వారుగూడ కొంతవరకు సంఘ సంస్కరణమునం దభిమాన మొకవిధముగా జూపలేకపోవుటలేదు. నీటి విషయమున ఆచారముయొక్క పట్టింపు అక్కరకు వచ్చుటలేదు.

### దూరశ్రవణ యంత్రము

నీటి యిబ్బంది నివారణకొరకు పూర్వమే ప్రభుత్వమువారు దూర శ్రవణయంత్రము నిచ్చట నేర్పరచి ని విషయమున సదుపాయము మేర్పరిచిరి. కచ్చేరిలయందును, తక్కిన ముఖ్య స్థలములందును టెలిఫోనులు నిర్మింపబడినవి. ఇదియొక క్రొత్త వింతగా నున్నది.

### ఇంటిపన్నులు

పన్నులు వసూలు చేయుటకొక బిల్లుకలెక్టరు మాకొక భృత్యుడును వేర్వేరు భాగములందు నియమింపబడి యున్నారు. ఇంటిపన్ను, దీపముల పన్ను వసూలు చేయబడుచున్నది. కాని సుమారు … సంవత్సరముల క్రిందటనే పద్ధతి ప్రవేశ పెట్టబడినను క్రమముగా నందరి వద్దనుండి వసూలు చేయబడుట లేదు. బీదల వద్దనుండి నయమునో భయమునో వసూలగుచున్నది. ఇయ్యని వాడియ్యకయే పోయెను. ఇచ్చేవాడి కేమి రోగమన్నట్లున్నది. బిల్లుకలెక్టరు తలుపు లూడదీసి కొని పోయెదమని బెదరించి సులభముగా వసూలగు చోట్లకే వెళ్లి పన్ను లెక్కువ చేయబడినదని చెప్పి తమ కేమైన నిచ్చినచో తక్కువ చేయుదుమని బుజ్జగించి రసీదు పైకముకంటె నెక్కువవసూలు చేయుదురట! ప్రజలలో విజ్ఞానము గలుగునంతవరకిట్టి యక్రమములు నివారింప బడజాలవు.

### కన్యావిక్రయ వ్యాపారము

గత దశాబ్దమునుండి విరివిగా ని వ్యాపారము సాగినది. మళయాళ దేశపు కన్యలను … బ్రాహ్మణులు స్వీకరించి వారికొరకు … యిచ్చిరి. ఈ మధ్య మతాంతరులని వాదములు బయలు దేరినవి. ఈ కన్యలలో కొందరు బ్రాహ్మణేతర వంశ సంజాతలన్న యపవాద గలిగినది. అటుపైన మతాభిమానము హెచ్చు పెరిగినది. వివాహము లైనపిమ్మట కొన్ని సంవత్సరములవరకు సంసారముచేసి భోజనములు జరిపి సద్బ్రాహ్మణులుగ మనిపించిరి. కోమట్లు కొందరు పట్టుబట్టి భోగము జాతి కన్యలనియు, నిషిద్ధ సంపర్క సంతానమనియు నిరసించి తమ యాశ్రితులను నిందించి యాదరించుట మానిరి. అటుపైన బ్రాహ్మణులుగూడ భోజన సమారాధనలకు బిలుచుట మానిరి. కారణముమాత్రము ధైర్యముగా ముందుకువచ్చి సూచించువారులేరు. ఇట్లు వివాహితలైనకన్యలలో నొకయామె … రాత్రి స్వదేశము చేరినది. మరియొక కుటుంబము … తెప్పిరిల్లు కొనలేక స్థానిక బ్రాహ్మణ సంఘముయొక్క పెద్దల నెట్లు ప్రసన్నులనుగా జేసికొనవలెనో యని గుసగుసలు జరుగుచున్నవి. వివాహితకన్యలో నిజముగా నిరూపించగల సాహసుండొక్కడును ముందునకు రాలేదు. ఇట్టి సాంఘిక సమస్యలను విచారించి న్యాయ మైనట్టియు, శాస్త్రతాయుక్తమైనట్టియు తీర్పు చెప్పగల మతాచార్యులేమి చేయుచున్నారు? దౌర్జన్యము జరిగిన వీరు కోర్టుకెక్క వలసిన దేనా? సున్నితము లైన ని విషయములను కోర్టువారేమి తీర్మానించెదరు? సంఘబలము సన్నగిల్లుచున్నదని వేరే చెప్ప నక్కరలేదు గదా.

### వైద్య సహాయము

ప్రభుత్వమువారి వైద్య శాలకెంత యాదరణ గలదో వేరే తెల్పనవసరములేదు. ఇదిగాక మిషన్ వారి వైద్యశాల గలదు. స్వంత వైద్యశాల సంఖ్య హెచ్చినది. డాక్టరు ఎస్. రామలింగంగారు పాతిక సంవత్సరములనుండి బని చేయుచు … డాక్టరు రామమోహన రావుగారు … సంవత్సరముల నుండి బని చేయుచున్నారు. వీరు మిక్కిలి శాంత స్వభావులు, మంచిపేరు సంపాదించిరి. చికిత్స యందుగల ప్రజ్ఞకు సౌమ్య స్వభావ మింత యోగ్యత దెచ్చినది. వైద్యశాల యెప్పుడును రోగులతో క్రిక్కిరిసి యుండును. నేత్ర చికిత్సకై గ్రామములనుండి పలువురు వచ్చుచున్నారు. శస్త్రచికిత్స నతిసైపుణ్యముతో జరుపబడుచున్నది. కొన్నాళ్లకు స్త్రీల రోగములను పరీక్షించుటకు ప్రత్యేకముగా నొక యాంగ్లేయ స్త్రీ గూడ వీరి వైద్య శాలయందు బని చేయుచున్నది. చుట్టుపట్లు ఎన్నియో పండెండు మైళ్లవరకు స్వంత మోటారులో ప్రయాణము చేయు

మ రోగుల కుపకారము చేయుచున్నారు. డాక్టరు అయ్యంగారుగారు నూతనముగా తమ స్వంత వైద్య శాలను నియమించిరి. డాక్టరు మహేశ్వర రావుగారు పెక్కు కష్టములకు లోనై, న్యాయ్యములాడి కృష్ణజనన స్థానముకు కన్నులారజూచి తమ వైద్యశాల నమూనా స్వదేశోద్యుక్తులైరి.

### శ్రీయుత శేషాద్రిరావుగారు

వీరు ఇంతకుపూర్వము నల్లగొండయందు న్యాయవాదులుగానుండి ప్రజాహిత కార్యములందెక్కువగా పాల్గొనుచుండిరి. గ్రంథాలయము, ఆంధ్ర జనసంఘము, కళాశాల, విద్యార్థి పోషకశాల, నీలగిరిపత్రిక మున్నగు సంస్థల పాలనయందు ఎంతయో వీరు కృషి సలిపిరి. నానుమ కొండలో నింతకంటె ఎక్కువగా ప్రజాహిత కార్యములందు పాల్గొనుట కవకాశము స్థానికులు కల్పింతురని నమ్మెదము.

---

## మిరియాలగూడెము తాలూకా

ఒక రైతు

### క్షామమండలమున పన్నులను హెచ్చించుట ప్రభుత్వమువారి విచారణ యవసరము

---

ఇది నల్లగొండ మండలమున కృష్ణా తీరమందు చేరియున్నది. భూమి సమమైన ప్రదేశముగాక మిట్టపల్లములుగలదై అచ్చటచ్చట చిన్న చిన్న గుట్టలచే నలంకరించుచున్నది. కృష్ణా మూసినది నదులు దక్షిణోత్తర సరిహద్దులై ప్రవహించుచున్నవి. సముద్ర వేగము గాలిహేతువుచే నేల నిస్సారమయి, వర్షములు తగినంత కురవకుండుట వలనను, మాగాణి పొలములకు తగిన నీటి వసతులు లేని కారణముల వలనను పంటలు చక్కగ ఫలించుట లేదు. కావుననే అప్పుడప్పుడు సమ్మెకట్టు కాలములలో దేవరకొండ తాలూకాలో వలెనే ఇచ్చట క్షామ దేవత అధికముగ తాండవమాడుచున్నది. విశాలాంధ్ర రాష్ట్రమునందు చేరిన ౯ జిల్లాలలో నల్లగొండ ఆర్థిక స్థితియందు తక్కువ వాటి కంటె వెనుక బడియున్న సంగతి తెలియుచునే యున్నది. యీ జిల్లాలో చేరిన ౭ తాలూకాలలో మిరియాలగూడెము, దేవరకొండ యీ రెంటి స్థితి తక్కువ ౫ తాలూకాల కంటె కడు హీన దశయందున్నది.

౨ నల్లగొండ మండలము క్షామ దేవతా నాట్యశాలయనియు, మిరియాలగూడెము దేవరకొండలు (Stage) నటించు ప్రదేశములనియు చిత్రము గాదు. దొరతనమువారికిన్ని ఆర్థిక శాస్త్రవేత్తలకున్ను ఇదియు నవిషయమా? ప్రస్తుత కాలమున నిచ్చటి నివాసులలో ౧౦౦ కి ౫౦ మంది హెచ్చుమందికి తిండిలేక పూటకూడ కడుపునిండ తిండిలేక మలమల మాడుచున్నారు. గత సంవత్సరము నల్లగొండ తాలూకాలో మాల్గుజారి పన్ను లెక్కువచేసి తత్సంవత్సరము నుండి వసూలు చేయుచున్నారు. దానిని పరిశీలించిన నాటనుండి ఇచ్చటి ప్రజలలో తీవ్ర సంచలన ముద్భవించి భయార్తులై యున్నారు. పూర్వమునకున్ను ఇప్పటికిని యీ తాలూకాలో మాగాణి పొలములకై ఎంతవరకు నీటి వసతులేర్పరింప బడినవి? రాక పోకడలకై ఎన్ని బాటలు కట్టింప బడినవి? అయోమార్గ (రయిలు) విస్తృతం ఎంతవరకి యినది? పరపతి సంఘము (Bank) యొక్క ప్రచారము వలన రయితులు ఎంతవరకు లాభ మొందుచు తమ ఆర్థిక స్థితిని బాగుపరచు కున్నారు? విచారింపవలసి యున్నది.

౩ సుమారు ౨౫ సంవత్సరములనుండి యీ తాలూకాలో ఏ విధమయిన నీటి వసతులు నూతనముగ నేర్పరచబడలేదు. కాని నూతన రోడ్డు మాత్రము సుమారు ౧౬ మైళ్లపొడవు కట్టింపబడినవి. అయోమార్గవిస్తృతి విషయమై వదంతి గూడ లేదు. విద్యా లోపముచే పరపతి సంఘముయొక్క నిబంధనలు రయితులు చక్కగ గ్రహించక ఏ మాత్రము లాభమొందుట లేదు. కరపత్రముల పంచిపెట్టి దేశభాషలలో యుపన్యాసములిచ్చిన జనులకు గ్రాహ్యతయై కొలది కాలములోనే పరపతి సంఘములు వృద్ధియై దేశమునకు మహోపకారము చెయగలవు.

౪ ఇప్పటి పన్నులే శక్తికి మించినవి. ఇక పన్ను హెచ్చించిన ప్రర్థాభూముతో యమ్మవలసి వచ్చునని యిచ్చటి ప్రజలు అభిప్రాయపడుచున్నారు. చిత్తూరు జిల్లా నైసర్గిక రూపమునందీ ప్రాంత్యము నంటిదే. ఆ తాలూకావలెనె గూడ నల్లగొండ తాలూకాలో కంటె పన్నులు స్వల్పముయినవి. రయితులకనుకూలముగ నున్నవి.

౫ పన్నుల విధించు అధికారులు యీ తాలూకాలో పర్యటన మొనర్చి ఇచ్చటిరయితుల ఆర్థికస్థితిగతులనారసి పన్ను హెచ్చించిన సమంజసము. లేని యెడల యీ ప్రాంతమందుండు జన సంఖ్యలో ౧౦౦ కి ౧౦ రి మంది చొప్పున కుండు లేదకృషికుల తలలపై అప్పుడప్పుడు నటనచేసెడి క్షామ దేవత సనాతన నాకచక్యముచె చూపగలదు.

౬ దయామయులగు దొరతనమువారు హిమాయతు సాగరము, ఉస్మాన్ సాగరము, నిజాము సాగరము, పాలేరుని గూడ జలాశయము, కుంద్రాతి మదుగు జలాశయముల నిర్మించి నిజామాబాదు (ఇందూరు) ఆత్రాపు బల్దా, వరంగల్లు జిల్లాలలో ఆ క్షామ నివారణ చేసినారు. దొరతనమువారు శ్రద్ధ వహించి యీ తాలూకాలో జలాశయముల కట్టించి క్షామ బాధ నివారణ చేయుటకు వసులులేక పోలేదు. వసతుల నెకములు గలవు. ప్రజల స్థితి బాగుపరుచుటకు దొరతనమువారు శ్రద్ధ వహింపకున్న ఎవరు?

# హైదరాబాదు

## బజారు ధరలు

---

వేలూరి లింగయ్య అండ్ సన్సు.

వర్తకులు, కమిషన్ ఏజెంట్లు

ఉస్మానుగంజు హైదరాబాదు (దక్కన్)

---

ధరలన్నియు హాలీలు.

పల్లా—౧౨౦ సేర్ల తూకం.

సేరు—౮౦ తులములు.

---

చైత్ర శు॥ ౧౩

| | | | |
|---|---|---|---|
| కందిపప్పు | రు॥ ౨౩ | ౦ | ౦ |
| ఆంకపప్పు | ౧౫ | ౪ | ౦ |
| మినుపపప్పు | ౨౩ | ౦ | ౦ |
| పెసర పప్పు | ౨౬ | ౮ | ౦ |
| తిరిశెనిగ పప్పు | ౨౦ | ౮ | ౦ |
| శనగ పప్పు | ౨౦ | ౦ | ౦ |
| జలాలియా గోధుమలు | ౨౧ | ౦ | ౦ |
| పిసిగోధుమలు | ౨౦ | ౦ | ౦ |
| శరబతిగోధుమలు | ౨౨ | ౨ | ౦ |
| బన్సిగోధుమలు | ౨౬ | ౦ | ౦ |
| మక్కగోధుమలు | ౧౯ | ౦ | ౦ |
| నానకరాంబియ్యము కొ॥ | ౨౫ | ౦ | ౦ |
| నానకరాం ,, పా॥ | ౨౯ | ౦ | ౦ |
| ఉల్లిగడ్డ | ౬ | ౦ | ౦ |
| ఎల్లిగడ్డ సేరు ౨ | ౩ | ౦ | ౦ |
| మంచినూనె సేరు ౨ | ౬ | ౮ | ౦ |
| రాలా | ౯ | ౦ | ౦ |
| పివోడిబియ్యము | ౫౦ | ౦ | ౦ |
| ఆరుకోటుబియ్యము హాతవి | ౨౮ | ౦ | ౦ |
| అంకెలు మంచిది | ౧౨ | ౧౪ | ౦ |
| శనగలు మంచిది | ౧౫ | ౧౦ | ౦ |
| ఫులువలు | ౧౦ | ౪ | ౦ |
| ధనియాలు సేరు ౧౬ | ౭ | ౦ | ౦ |
| వెండి తు ౧౦౦ | ౬౮ | ౦ | ౦ |
| బంగారం తులం ౧ | ౨౬ | ౦ | ౦ |
| సావరను | | | |
| నోటు | ౧౪ | ౧౨ | ౦ |
| హాలిండి | ౧౪ | ౧౨ | ౦ |
| ఫ్యాక్టరీ బియ్యము | ౨౨ | ౦ | ౦ |
| అమసన్న బియ్యము | ౨౪ | ౦ | ౦ |
| గవ్వబియ్యము | ౨౦ | ౦ | ౦ |
| తెల్ల జొన్నలు | ౧౪ | ౦ | ౦ |
| పచ్చజొన్నలు | ౧౦ | ౮ | ౦ |
| సజ్జలు | ౧౧ | ౦ | ౦ |
| మినుములు | ౧౪ | ౮ | ౦ |
| పెయ్యి సేరు ౮౦ | ౬౦ | ౦ | ౦ |
| పన్నసిరిది కొత్తది | ౩౫ | ౦ | ౦ |
| చింతపండు కొ॥ | ౩౫ | ౦ | ౦ |
| జొన్నిగోధుమలు పల్లా౧౨౦ | ౫౬ | ౦ | ౦ |

# వివిధ విషయములు

## మద్రాసు లా మెంబరు

రాజీనామా నిచ్చిన టి. ఆర్. వెంకట్రామ శాస్త్రిగారిస్థానే శ్రీ సి. కృష్ణస్వామి నాయుడుగారిని సార్వభౌముడు మద్రాసు ప్రభుత్వ లా మెంబరుగ నియమించు ఏర్పాటును అంగీకరించెను.

## మహాత్మాగాంధి, ఠాకూరు కవిచంద్రుని ఇంగ్లండు పయనము

మాంచెస్టరు గార్డియను పత్రిక ఇట్లు తెలుపుచున్నది:— ఆంగ్లేయ ప్రజలకు ఆధునిక భారత దేశ విశేషములను గూర్చి సవిస్తరముగ భారతదేశ ఘనతను తెలుపగలవారు వీరిద్దరికంటె మరితరు లుండజాలరు. హిబ్బర్టు యుపన్యాసకుని ఠాకూరుగారినే నియమించిన ౧౯౩౦ యుపన్యాసములను అంతర్జాతీయ ప్రతిష్ఠను గాంచిన ఠాకూరుగారు ఇచ్చెదరు.

## శ్రీ మీనాక్షీ విశ్వవిద్యాలయము

రా॥ సర్. అణ్ణామలై శెట్టియారుగారు శ్రీ మీనాక్షీ విశ్వవిద్యాలయస్థాపన నిమిత్తము చిదంబరం శ్రీ మీనాక్షీ కళాశాలకు చెందిన యాస్తులతో సహా ఇరువది లక్షల రూప్యముల విరాళము నొసగుట కంగీకరించియున్నారు. ఈ సలహాను ప్రభుత్వము వారంగీకరించు నెడల యిరువదిలక్షల రూప్యములు సాంవత్సరిక గ్రాంటు ప్రభుత్వము వారొసగ వలసియుండునని తెలియుచున్నది. ఈ విషయము రాబోవు జూను మాసములోగా నిశ్చయింపబడి సంవత్సరములోగా శాసనము గూర్చి చర్చ జరుపబడును.

## భారోలీ సత్యాగ్రహము

భారతేవములోని ౨౨ గ్రామములకు క్రొత్త సౌకర్యములు నిప్పుడు చూపిరిగాని దీనివలన సత్యాగ్రహమునకు ఇట్టి మార్పు కలుగదు. ఇట్టి సౌకర్యములనేకము చాల జరిగినవి. దీనితో పాటు వారు పన్నులను గూడ నొసగనివారు సరిచేసికొనవలెను. ఏలనగా ప్రభుత్వోద్యోగులు చేసిన తప్పులను సవరించుట భారతీయ మహాజనము చేయుననుట అని భారోలీ సత్యాగ్రహ నాయకుడగు శ్రీయుత వల్లభాయి పటేలుగారు ప్రకటించిరి.

## కలకత్తాలో కార్మిక సమ్మెలు

మార్చి ౨౮ వ తేదీ ౧౦ తేదీకర్మాగారము పనివాండ్లు సమ్మెకట్టి యితర పనివాండ్రను కర్మాగారములలోనికి పోనీయకుండా సత్యాగ్రహము నవలంబించి వారిద్దరును తరుముచున్నారు. పోలీసువారేమి చేయ దగునో యని యోచించుచున్నారు.

మరియు అందులో పనివాండ్లు ౩౦౦ మంది మొత్తముగా యాజమానులకు పనిలోనికి రామని తెలిపిరి.

కలకత్తాలోని కర్మాగార ప్రభుత్వ [illegible] పనివాండ్లు సమ్మెకట్టిరి.

## అహారీగారు

నాగపూరు కారాగారమున శిక్ష ననుభవించుచున్న అహారీగారు ఉద్యోగులు సరిగా ఆదరించుట లేదను కారణమున కొంతకాలము క్రిందట భోజనము మానివేసిరి. ౧౯౩౦ మార్చి ౨౭ వ తేదీని అహారీగారు మరల భోజనము ప్రారంభించిరి. ఆనాడు ఆతని తూచగా ౧౧౧ పౌనులుండెను. అటుపిమ్మట నాలుగు జయిలు భోజనమునే ఆయన తినుచుండెను. ౨౯—౩—౩౦ వ తేదీని మరల తూచగా ౧ ౪ పౌనులుండెను అని ప్రభుత్వ ప్రకటన శాఖాధికారి నిన్న ౩౧ వ తేదీని ప్రకటించెను.

## సరిహద్దు రాష్ట్రసంచారము

భారత శాసన సభ్యులలో కొందరు సరిహద్దు రాష్ట్రములందు సంచారము చేయుటకై ప్రభుత్వము వారు ఏర్పాటు జేసిరి. ౧౧ గురు సభ్యులు ౨౯ రాత్రి ఢిల్లీలో బయలుదేరి పోయిరి. నిరుడు బడ్జెటు చర్చలందు సరిహద్దు రాష్ట్ర పరిపాలనగూర్చి విమర్శింపగా, యీ మధ్య రాష్ట్రమునందు గొప్ప మార్పులు జరిగెననియు, శాసన సభ్యులు యిష్టపడినచో బోయి చూడవచ్చుననియు, అప్పుడు ప్రభుత్వమువారు చెప్పియుండిరి. ఈ యేడు బడ్జెటు చర్చయందు జ్ఞాపకము చేయగా ప్రభుత్వమువారు తమ మాట చెల్లించుకొనుటకై యీ సంచారము నేర్పాటు జేసిరి. ఏప్రిలు ౫ వ తేదివరకు సంచారముచేసి ఆనాడు తక్షశిలా యందు బయలుదేరి తిరిగి ఢిల్లీ చేరుదురు.

## హిందూ దేశములో అంటరానివారి సంఖ్య

బ్రిటీషు ఇండియాలో సరిగా ఎంత మంది అంటరానివా రున్నారో తెలియరాకున్నదనియు, ఇండియా ప్రభుత్వము వారిని తెలుపవలెనని కోరితిమని యీ మిడల్టన్ ప్రభువు కామన్సు సభలో వెల్లకు కొరకై ప్రత్యుత్తరమిచ్చిరి. వెల్లస్‌గారి సందేహము ఇండియా కార్యాలయము వారు చూపలేకుండుట ఆశ్చర్య మని ప్రతి పక్షులలో ఒకరనిరి.

మొన్న అసెంబ్లీలో అంటరానివారు ౪౦,౦౦౦,౦౦౦ మంది యున్నారని తెలిసినది. ఇండియా కార్యాలయము వారు ఇండియా ప్రభుత్వము వారి కాబుకై వేచియుండుట జూచి వారి అసమర్థతను జాటుచున్నదనిరి.

విద్యాశాఖ మంత్రి మతింపు ప్రకారము ౫,౫౦౦,౦౦౦,౦౦౦ మంది.

## అరుణసింహ ప్రభువుగారు భారతదేశమునకు వచ్చిరి

శ్రీ శ్రీ సింహ ప్రభువుగారి పెద్దకుమారులు తిరిగి ప్రభువు బిరుదమునకు వారసులై యున్నారు. ఈ అరుణసింహ ప్రభువుగారు తమ తండ్రి వియోగ వార్త ను యూరోపు ఖండములో నుండగా విని భారతదేశమునకు వచ్చిరి. మొన్ననే బొంబాయిలో దిగి మరుదినె కలకత్తాకు వెళ్లిరి.

## గాంధిగారు క్రైస్తవుడైనచో

గాంధిగారు ప్రపంచములో అందరికంటె శ్రేష్ఠుడగు గొప్పవాడు.

క్రైస్తవుడగునచో ఆయన ఆదర్శమును కనుగొనుటలో విజయము గాంచెడివాడు.

ఆయన పరిశ్రమ క్రైస్తవ నాగరకతమునకు సహితా సమకూర్చుగా, అధ్యాత్మికముగను వెలుగొందు.

## అష్టను అవిహారు

అమానుల్లా రాజుగారు టర్కీకి వచ్చినప్పుడు ఘనస్వాగత మొనర్చుటకు టర్కీ ప్రభుత్వము వారు ౭౦ వేల పౌనుల సామానును గొనిరట.

## రవీంద్రుడు యూరోపు వెళ్లును

ఏప్రిలు నెలాఖరున రవీంద్రనాథ ఠాకూరు గారు యూరోపు ఖండమునకు వెళ్లెదరు. వేసంగి యందు ఫ్రాంచిదేశ దక్షిణ ప్రాంతములందు గడపెదరు. ఆక్టోబరు నవంబరు నెలలలో ఇంగ్లాండునందు హిబ్బర్టుగారి పేరట నొసంగబడుట కేర్పాటైన యుపన్యాసముల నొసంగెదరు.

## మద్రాసు విశ్వవిద్యాలయము

మార్చి నెల ౨౯ వ తేదీని సెనేటు సభ కావింపబడెను. ప్రస్తుతము వైసు చాన్సెలరు పదవిని జామయున్న కె. రామునిగారు రమేస్తులుగ నుండిరి.

కార్యక్రమము ననుసరించి ప్రశ్నోత్తరములు గావించిరి.

ఎ. రామస్వామి మొదలియారుగారి ప్రశ్నలకు జవాబు చెప్పుచు వైసు చాన్సిలరుగారు విశ్వకళాశాల గ్రంథాలయ భవనము నిర్మించుటకు ప్రభుత్వము వారు ౫ లక్షల రూపాయలు నొసంగిరనియు త్వరలో భవనపర్యాయము కొగలదనియు నుడివిరి.

ప్రశ్నోత్తరముల తరువాత సాంవత్సరిక రిపోర్టు అకౌంటులు ఆమోదింపబడెను.

సి. వి. వెంకట రమణ అయ్యంగారు ప్రసంగించుచు సిండికేటు సభ్యులు పరీక్షకులుగా నుండ రాదనిరి, తీర్మాన మామోదింపబడెను.

సిండికేటు స్పెషలు గ్రాంటు విషయమై సలిపిన సలహాలను ఆమోదింపవలెనని మెక్డుగాలు గారు ఉపపాదించిరి.

బడ్జెటు ఎస్టిమేట్లు తరువాత సభవారిచే నామోదింపబడెను.

## సైమనుగారి పీఠాధ్యక్షులు సందేశము

మార్చి ౩౧ నాడు ఇండియాను విడుచున్న స్టాచుటరీ కమిషనుకోల తరపున సర్ జాను సైమను గారు యిట్లు ప్రకటించిరి. కమిషను వారి ప్రథమ సందర్శనము నేటితో ముగిసెను. మేము విచారింపవలసిన ముఖ్యవిషయము లెట్టివో తెలిసికొనుటకును భారతదేశ భావిసంపదభివృద్ధికి సాయపడు వారందరి సహకారమును కోరుటకును యిచ్చటికి వచ్చియుంటిమి. ఈపని యందుగల యిబ్బందులను మేము మఱకనగ జాలుట లేదు. కాని మేము సద్బుద్ధితో చేయదలచిన సేవను మిత్రవాత్సల్యముతో దేశీయులంగీకరింతురని ఆశతో వచ్చియుంటిమి. ఇప్పటికే చేకూరిన ఫలితము బట్టి మాయాశ నిరర్థకము కాదని నమ్ముచున్నాము. ఇండియాలో వివిధ భాగములందు వివిధ తరగతుల సంఘములవారి పరిచయము కలిగించుకొంటిమి. ఉత్తర భాగము దక్షిణ భాగముగూడ చూచితిమి. ఇంతకన్న యెక్కువ ఓర్పు శాంతము సానుభూతిని కోరెడి కార్యము వేరొకటి లేదు. మా యత్నము జయప్రదముగ నెరవేరునని నమ్ముచు కొద్ది నెలల వరకు ఇంగ్లాండు వీడ్కోలుచున్నాము.

గోలకొండ పత్రిక

విభవ సంవత్సర చైత్ర శు॥ ౧౪

బుధ వారము

## బట్లరు కమిషను

నా

### III

స్వతంత్ర భారత రాజ్యాంగ ప్రతిష్ఠాపనలో దేశీయ సంస్థానములకెట్టి ప్రతిపత్తి గలుగునో యను సమస్యగూర్చి విచారణసలుప బట్లరు కమిషను నియోగింపబడెను. కాని దీనికై ప్రత్యేకముగ వేరొక కమిటీయేల? భారత రాజ్యాంగమును గూర్చి విచారణసలుపు సంఘమే యీ సమస్యను గూడనేల పరిశీలింపరాదు? ప్రస్తుతము రెండు కమిటీలును స్వతంత్ర భారత రాజ్యాంగ సమస్యలను గూర్చియే కదా విచారించుచున్నవి. అట్టిచో ఒక్క కమిషను ఈ కార్యమును నిర్వహింపరాదా? రెండు సంఘములకంటె ఒక్క సంఘమే కొన్ని విధముల శ్రేష్ఠమైనది. కాలావధిని, ధనవ్యయమును తగ్గించుకొని, చిన్న చిన్న అటంకములకు, క్షుద్రసమస్యలకు అనవసరమగు ప్రాముఖ్యమునొసగక, జాతీయ నిర్మాణమునకు ప్రబల కారణములనే శ్రద్ధతో గమనించి యుక్తమగు సూచనల నొసగుటకు ఒక్క కమిషనకే ఎక్కువ అవకాశము గలదు. రెండు కమిషనుల దృక్పథములు భిన్నములయి, ఒక్కొక్కదాని విచారణ రంగము సంకుచితమగుటచే, క్షుద్ర సమస్యలకు గూడ ప్రాముఖ్యత గలిగి, సూచనలు భిన్నములయి, స్వతంత్ర భారత రాజ్యాంగ సమస్య యింకను చిక్కుపడును. ఇట్టి సమస్యను క్లిష్టపరచుటకే రెండు సంఘములను నియోగించిరేమో యను అనుమానము గలుగుచున్నది. విభజించి పాలించుటయే బ్రిటిషు రాజకీయవేత్తల పద్ధతి. ఈ సూత్రమును పరిపూర్తిగ పాటించియే వారు భారతసామ్రాజ్యమున కధికారులైరి. దీని నమలులో బెట్టియే నేడు భారతరాజ్యాంగమును నడుపుచున్నారు. దీనినవలంబించియే వారు భారతదేశమును కలకాలము తమ స్వాధీనమునందుంచుకొనగలమని యూహించుచున్నారు. అందుచే రెండు కమిషనుల నియోజకమునకు కారణమిదియే యని తోచుచున్నది.

ఇంతియేకాదు. ఈ కమిషను సభ్యులందఱు తెల్లదొరలే. అందఱు పార్లమెంటు నియోజితులగు ఇంగ్లీషువారే. విచారణసలుపవలసిన విషయము భారత ప్రభుత్వమునకును, దేశీయ రాష్ట్రములకును గల అన్యోన్య సంబంధములు. కాని ఈ రెండు పక్షములకు సంబంధించిన వారెవ్వరికిని ఈ కమిటీ స్థానము లేదు. ఇట్లు సైమను కమిషను నియోజనమున జరిగిన అక్రమమే యిచ్చట గూడ జరిగినది. అందు వెల్లడియయిన బ్రిటిషు వారి అధికారగర్వము, భారతీయుల ఆశయముల నిరసనము, స్వత్వాధికారకాంక్ష యిందును ప్రబలినది.

దేశీయ సంస్థానములలోని పరిస్థితులు బహుక్లిష్టములయినవి. వాటి యుత్పత్తికి సర్వసమానమగు ఒక్క సూత్రముగాని, సమస్యగాని లేదు. అట్టిచో ఈ చిక్కు చిక్కుల సమస్యను పరిష్కరింప శక్తిసామర్థ్యము లీకమిటీ వారికి గలవా? వివిధ సంస్థానముల చరిత్ర వీరికి దెలియునా? ఒక్కొక్క సంస్థానాధీశునకు బ్రిటిషు ప్రభుత్వమునకు గల ప్రత్యేక సంబంధములు, సంధులు, ఒడంబడికలు, వీరికి దోచునా? ప్రత్యేక సంస్థానములలోని రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులు వీరికి దెలియునా? ఇట్టివిషయ విజ్ఞానము వీరికి పరిపాటిగ నున్నటుల గాన్పించదు. అట్టిచో వీరు ఒక్కొక్క సంస్థానము యొక్క ప్రతిపత్తి నెట్లు నిర్ధారణ జేయగలరు? ఎట్లు తమ కార్యమును నిర్వహింపగలరు?

భారతేతర సభ్యుల నియోగించుటకు గూడ వైస్రాయిగారి న్యాయము వింతపథముల గంతులువేయుచున్నది. ఈ విచారణ సంఘములో భారతీయులను నియమించినచో, స్వపరిపాలనా జాతీయ ప్రతిష్ఠాపనా కాంక్షముచే, వారి సూచనలు నిష్పాక్షికముగ నుండవట! జాతీయాభిమానము కూడ ఒక మహాపాపమే గాబోలు! భారతజాతిని విరుగగొట్టి, జాతీయజీవనము నిస్సారముగ జేయుచున్న విచ్ఛిన్న పరిస్థితుల రూపుమాపి, భారతీయ ఐకమత్యమునకు దారిజూపు సూచనలు జేయుటంతకంటె ఘోరపాపము గాబోలు!! ప్రస్తుతపు కమిషను వారు మాత్రము నిష్పక్షపాతముగ మెలగుదురని నమ్మకమేమి? వారు సామ్రాజ్య తృష్ణావేశులగు బ్రిటిషు సంతతి వారేకదా! స్వంతలాభముకై వారు పరిపూర్ణముగ బ్రిటిషు ప్రభుత్వ పక్షపాతులై, తమ సూచనల వలన సంస్థాన ప్రభువులు, బ్రిటిషు ఇండియా ప్రజలు యిద్దరి యాశయములను, కోరికలను అణగద్రొక్క యత్నింపరాదా?

పోనీ, వైస్రాయిగారి సూత్రమయినను పూర్తిగ నవలంబింపబడెనా? అదియును లేదు. సంఘాధ్యక్షుడగు సర్ హార్కోర్టు బట్లరుగారు మొదట భారత విదేశాంగ మంత్రిగను, తదుపరి రెండు రాష్ట్రములకు గవర్నరుగను పనిచేసియుండెను. అందుచే వైస్రాయిగారి పద్ధతి సమంజసముగ లేదు. సత్యమేమన, యీ రాజ్యాంగతంత్రము బర్కెన్ హెడ్డు, బాల్డ్విను, రీడింగు, మెక్డొనాల్డు సంయుక్త కంపెనీలో తయారయిన వస్తువు. దానినే వైస్రాయిగారు చక్కని రంగుపూసి భారతీయుల కొసగ యత్నించుచున్నారు.

ఈ కమిటీవలన ఎవరికేని అనంతమైన లాభము కలుగునని తోచదు. సంస్థానాధిపతులకు దీనివలన నిసుమంతయేని ప్రయోజనము లేదని ప్రత్యేకముగ దెలుప నక్కరలేదు. వారి ప్రస్తావనయే కమిటీ విచారణీయాంశములలో లేదు. భారత రాజ్యాంగమున సంస్థానాధిపతుల ప్రతిపత్తియును బట్టియు సంస్థానముల కార్యసమస్య గూర్చియే విచారించును గాని సంస్థానముల అంతరంగిక సమస్యలగూర్చి యించుకైన శ్రద్ధగొనదు. సంస్థాన ప్రభుత్వము నిపుణతతో జరుగుచున్నదా? ప్రజలకెట్టి రాజకీయ స్వత్వములు గలవు? వారి ఆర్థికజీవనము సంతుష్టికరముగ నున్నదా? మున్నగువానిగూర్చి వారికెట్టి జోక్యమును లేదు.

సంస్థాన ప్రభువులకు కూడ దీనివలన నెట్టి విశేషము లాభము కలుగబోదు. కొందఱు సంస్థానాధీశులు, స్వతంత్ర భారతరాజ్యాంగ ప్రతిష్ఠాపనలో, తమ గౌరవము, హోదా, ప్రతిష్ఠ తగ్గిపోవునని దిగులుపడుచున్నారు. ఇట్టి ముప్పునుండి తమ్ము బ్రిటిషు ప్రభుత్వము వారు రక్షించెదరని వారు వెఱ్ఱియాశలను బెట్టుకొని యున్నారు. ప్రస్తుతము వారికి బ్రిటిషు సామ్రాజ్యమున నెట్టి స్థానముగలదు? బాహ్యాడంబరమునకై మిత్రులనియు మహారాజులనియు బ్రిటిషువారు గౌరవాభిమానములు వెలి గ్రక్కుచున్నారుగాని, యథార్థముగ వీరికెట్టి హక్కులుగలవు? ఏట్టి యధికారములుగలవు? స్వ

తంత్ర విదేశాంగ సంబంధములు, పూర్తిగ తెగిపోవుట యటుండనిచ్చి, తమ యింటికికూడ వారు స్వాములుకారు. ఇండియానువీడి, వెడలిపోవుచు, నైజాము ప్రభువువారి విషయమునవిసరిన బొంబుసంటి లార్డువిల్లింగుగారి ప్రకటన యిందుకు తార్కాణము. నాభా మహారాజుగారి సంబంధించిన రాజీనామా యింకొక దృష్టాంతము. భరతపూరు సంస్థానములోని దురంతములు మరొకవ యుదాహరణము. బ్రిటిషు వారితోడి వీరికిగల సంధి పత్రములు చిత్తు కాగితములుగను, వారి వాగ్దానములుగా లి...గాటలుగను పరిణమించినవి. చీటికిమాటికి బెదరింపులు హెచ్చినవి. ఈపరిస్థితులలో మెచ్చుకొనదగిన అభిలషింపవగిన గౌరవము సంస్థానాధీశుల కేమియులేదు.

ఇంతియేకాదు కొన్ని విషయముల సంస్థాన ప్రభువులు బ్రిటిషు ఇండియాలోని సామాన్య ప్రజలకంటెను తక్కువ ప్రతిపత్తిగల వారు. బ్రిటిషు ఇండియా ప్రజలకు వాక్ స్వాతంత్ర్యము గలదు. ఇండియా దొరతనమువారి నిరంకుశ వర్తనములను, అక్రమ చర్యలను ఖండించగలరు. జాతీయాభిమానము గలిగి జాతి సిముక్తి కొఱకు ప్రయత్నింప గలరు. కాని యట్టి స్వాతంత్ర్యము ఏ సంస్థాన పాలకునకు లేదు. బ్రిటిషు దొరతనమువారి నిరంకుశ వర్తనమునకు లొంగి, "జోహుకుము సర్కార్" యని దోసి లొగ్గవలసినదే. ఎట్టి ఆత్మగౌరవమునకు భంగము గలిగించుచర్య జరిగినను తలలువాల్చి, మూకీభావము వహించవలసినదే. ఈయొక్క ఉదాహరణము జూచుడు. సైమనుకమీషను వట్టి బూటకమని గ్రహించి బ్రిటిషు ఇండియా వాసులు దానిని బహిష్కరించిరి. ఎక్కడచూచినను నల్లజండాలేవారి నెమరొక్కనెను ఎచ్చోటు కేగినను "సైమనుయ్యా, తిరిగిపోవయ్యా" యనెడు నినదవ ఘోషయే వినబడెను. కాని పాపము సంస్థాన ప్రభువులు ఒక్కరు కమిటి విషయమున అట్లుచేయ లేరుకదా! సుస్వాగతములు, తోట విందులు, వినోద ప్రదర్శనము లువారికి తప్పని సరియయ్యెను.

ఇట్లు నేటి బ్రిటిషు పాలనమున పామర జనునిచోటె ఘనమగు సంస్థాన ప్రభువుకూడ దాసుడే. ప్రభుని దాస్యశృంఖలములు మాత్రము, సువర్ణ నిర్మితములు. వీటినిజూచి యు లంకారములని భ్రమపడి మురియుట కేవలము వెఱ్ఱితనము. బ్రిటిషువారి యండజూచికొని, ప్రజల కోర్కెలను, ఆశయములను దూలనాడుచు ప్రవర్తించుచు ప్రభువులు దేశీయ ప్రజల ఆదర గౌరవములకున, విశ్వాసాభిమానములకును దూరులగుచున్నారు. ఒకప్పుడు పరదర శత్రురాజుల నుండి మిత్రుల నరకట్టుటకును, ప్రస్తుతము ప్రజల తిరుగుబాటుల నణచివేయుటకును నెలకొల్పబడి, తాము సైన్యవ్యయములను భరించుచు, పోషించుచున్న బ్రిటిషు సైన్యములే తమదాస్యమును కలకాలము చిరస్థాయిగా జేయనోపు సాధనములని వీరు గ్రహించుటలేదు. ప్రజాక్షేమాభివృద్ధిపట్ల తమయొక్క ఉపేక్షవలన భక్తి విశ్వాసములను గోలుపోవుచున్నకొలది బ్రిటిషు దొరతనమువారు తమ అదరింపు బెదరింపులను ఇనుమడింపజేయుచున్నారు. ఇట్లు రెండు పక్షములవారి నుస్నవలను గోల్పోయి సంస్థాన ప్రభువులు తమ ఉన్నత గౌరవస్థానములను విడి, నానాటికి క్రిందికి పడిపోవుచున్నారు. దీనికి తరుణోపాయ మొక్కటి మాత్రమే గలదు. అదియేమన, ప్రభుత్వ విధానమున సంస్థాన ప్రజలకు పాలొసగి, వారితో మైత్రి గలిగి మెలగి యుండుటయే. గత సంస్థాన పాలితుల మహాసభలో వివిధ సంస్థానవాసులు తమ కోర్కె నిటుల నెడలబుచ్చిరి — "శాసన సన్నాహములు, ఎన్నికల విధానము, పరిపాలనా క్రమము పై యధికారముగల ప్రజా ప్రతినిధి శాసన సభలును, ప్రాథమిక హక్కులగు వాక్స్వాతంత్ర్యము, పత్రికా స్వాతంత్ర్యము కావలెను" ఈ తీర్మానమును గమనించి, తదనుగుణ్యముగ ప్రవర్తించినచో సంస్థానవాసులతిత్వరలో నభివృద్ధి గాంచుదురు. సంస్థానాధీశుల పేరు ప్రతిష్ఠలు నిలిచియుండును. సాంత జాతికి శుభము చేకూరును. ఇట్లన్ని పక్షములవారికి, ఎల్ల విధముల మంగళకరమగు కార్య విధానమును సంస్థాన ప్రభువులవలంబింతురా?

## దక్కన్ మానవ సేవా సమితి

రా॥ ॥ ముస్త్యాల వెం॥ కృష్ణయ్యగారి వస్త్రదానము

ఈలది కొలమునకు సమితివారిచే స్థాపింపబడిన పిక్కెట్ ఎటుకల ధర్మ పాఠశాలను మ. రా. శ్రీ రావు బహదూరు ముస్త్యాల వెంకట కృష్ణయ్య శ్రేష్ఠిగారు చూచినపుడు ఆ బాలికా బాలురకు వస్త్రదానము చేయు వాగ్దానముచేసియుండిరి. ఆ వాగ్దానమును వారు సంవత్సరాది దినమున నెరవేర్చినట్లు తెలుపుటకు సంతసించుచున్నాము. వారు ముప్పది నుండి బాలురకు లాగు బొత్తాలును, పదునొకండుగురు బాలికలకు లంగాజా కెట్టను దయచేసిరి. అవి యుత్పత్తి యెటుకల వారికి పరమి తానందమును కలిగించెను.

ఎటుకల పాఠశాలకొరకే సమితి సెక్రెటరీగారు ఒక చిన్న సభ చేర్పరచి బాలబాలికలను పరీక్షలకై కూర్చుండబెట్టి మ. రా. శ్రీ బాజీకృష్ణారావు బి. ఏ. బి. ఎల్. గారిచే బహుమతులను ఇప్పించిరి. ఆ సందర్భమున విచ్చేసిన వారిలో ముఖ్యులు సంఘ సంస్కర్తలగు మ. రా. శ్రీ శేషగిరి రావు పంతులుగారును, మ. రా. శ్రీ ఎస్. శ్యామరావు పంతులుగారును, సబ్ సర్జన్ అఫసరు గానున్న మ. రా. శ్రీ నరసింహులు నాయుడు గారును మ. రా. శ్రీ శ్యామ రావుగారు తేటమాటలతో వారికి బోధపడునట్లు చిన్న యుపన్యాసమిచ్చిరి. [illegible], ఎటుకల వారిది దరు ప్రాగ్ [illegible] మంచిగుణవని మాలోకౌతుకమెనవి నము, వారి బాలికా బాలురకు విద్యగఱపవలయుననియు, నవుకా వారు [illegible] మంచి పెట్టి ఎక్కగ [illegible], పని మాదిలో గౌరవాస్పదులగుదురు [illegible]. తరువాత [illegible] మ. రా. శ్రీ [illegible] నాయుడుగారి గృహమునకి బాలికా బాలురు పోయిరి. శ్రీ నాయుడుగారు వారిని చిత్రకీర్తినిసత్కరించి, నిజా[illegible] వారికి సాయ మొసగుదునని వాగ్దాన మొసర్చిరి.

### లాల్‌గిర్డి గోస్వామిగారి దౌదార్యము

౨౭–౧–౨౯ తేదీని మానవ సేవాసమితి సెక్రెటరీగారు శ్యామరావు గారును, ఆదిపూడి సోమరావు గారును మరికొందఱును మాదరాబాదు బేగం బజార్‌లో నున్న కోటీశ్వరులగు లాల్‌గిర్డి గోస్వామి వారిని సందర్శించుటకు వెళ్లిరి. గోస్వామి గారి పుత్రులు వారిని సత్కరించి బాలబాల్యాదులు [illegible].

అంతట సమితి ప్రతినిధులు సమితి చేయుచున్న కార్యములను వివరించిరి. గోస్వామిగారు వినిన [illegible] సత్కార్య ప్రకాశికలను [illegible] ముద్రింపించి పంచిపెట్టుటకు [illegible] ప్రతులుగా [illegible] వచ్చి పంచిపెట్టుట [illegible] కొనిరి. ఆ [illegible] రూపాయలొసగుదమనియు, ఈ మహాభవనము [illegible] కార్య భారము సమితి బూనునదనియు తెలిపి గోస్వామి గారు తెలుపు సమ్మతించిరి.

తరువాత [illegible] లో నున్న [illegible] ధర్మ శ్వేద వైద్యులగు మ. రా. రా. శ్రీ నారాయణదాసు గారిని దర్శించిరి. శ్రీగారు [illegible] ము సాయమొసర్చి వాగ్దాన మొనర్చిరి. ఇట్లు సమితికి సుప్రసిద్ధులగు [illegible] సహాయము [illegible] సమితి యొక్క భవిష్యత్ప్రకాశమానముగా తోచు.

మరియొండు విషయము తెలుపవలసి యున్నది. పోయినవారము (౨౯–౩–౨౯) నాడు నల్లగుట్టలో సమితివారు పాఠశాలను స్థాపించిరి. నైజాం బ్రాహ్మణులను నౌకరీ యుపాధ్యాయులుగా నేర్పరిచిరి. ఈ పాఠశాల యిదివరకేప్రయత్నము జరిగినను [illegible] ఆ వాడలో నైజాంవారును, [illegible] లో బోయవారును, సమితి సెక్రెటరీ గారి మతి పట్టెలలో పాఠశాలలను స్థాపించుటకు గూర్చు ప్రయత్నించిరి. బోయగూడలో కొలది కాలము [illegible] పాఠశాల స్థాపింపబడి నప్పుడు అమ్మగూడెంలో దాని విషయమై ధనసహాయము చాలదనియు, కలియుగ ధర్మమున్న తోడనే పాఠశాలను స్థాపింతుమనియు చెప్పిరి. కృపను తెలిపిన నిమ్నజాత్యుద్ధరణకై పాఠశాలను స్థాపింప తోడుపడ గోరినచో చందాలను మానవ సెక్రెటరీగారికి పంపుడునని ప్రార్థన.

# గ్రామ సమాచారములు

## శ్రీరాజరాజ నరేంద్రాంధ్ర భాషానిలయము

### హనుమకొండ

నిజాం రాష్ట్రములోని ఆంధ్ర గ్రంథాలయములలో హైదరాబాదులోని శ్రీ కృష్ణ దేవరాయల ఆంధ్ర భాషానిలయము తరువాతిది హనుమకొండలోని ఆంధ్ర భాషానిలయము. ఇది ౧౯౦౪ జనవరి ౧౫వ తారీఖున స్థాపిత మైనట్లు మాకు జ్ఞాపకము కలదు. ఇది సరియైనచో ౧౯౨౭ జనవరి ౧౫-౧౯౨౭ నాడు ఈ సంస్థ ఇరువది యొకటి సంవత్సరముల వయః కాలము పూర్తియై ఇరువది యారవ వత్సరము ఆరంభమగును. ఇన్ని వత్సరములనుండి హనుమకొండవంటి స్థలమున నీ గ్రంథాలయము అవిచ్ఛిన్నముగ సాగుచుండుట కార్య నిర్వాహకుల యభినివేశమునకును దేశభక్తికిని ప్రజల సాహిత్యాభిమానమునకును సాక్ష్యమై యొప్పారుచున్నది. పనవాహపు పూర్తి యైనదనియే చెప్పవచ్చును. ఐయిదు గ్రంథములకు పైమించియే దీని యందు కలవని మా కు జ్ఞాపకము.

దీని పోషకులలో విఖ్యాతాంధ్ర ప్రముఖులగు శ్రీ పింగళి వేంకట రామా రెడ్డిగారి యొక్కయు శ్రీ మునగాల జమీందారుగారి యొక్కయు పవిత్ర నామములు కలవు. నిజాం రాష్ట్రములోని గ్రంథాలయముల చరిత్ర యనగా నిజాం రాష్ట్రము యొక్క ఆంధ్రోద్యమ చరిత్రయే యని నిస్సంశయముగా చెప్పవచ్చును. ఇట్టి పవిత్రోద్యమమును తొలుదొల్త నారంభించిన గ్రంథాలయముల ప్రశస్తి సర్వవిధముల ప్రశంసనీయము.

కనుక పై గ్రంథాలయముయొక్క రజతోత్సవము రాబోవు జనవరియందు జరుపుట సముచితము. ... ఆ సందర్భమున బ్రిటిషు ఇండియాలోని భాషా సేవకులను ఆంధ్ర మహాశయులతో డి కలయిక మన రాష్ట్రములోని ఆంధ్రులకు కలుగగలదు. దీనివలన మన దేశమందు ఆంధ్రోద్యమమునకు కొంత వ్యాప్తి భాషాభిమానులకు నూతనోత్సాహము కలుగగలదు. అప్పటికంతకు మందిర నిర్మాణము కూడ పూర్తియగును. మందిర ప్రవేశోత్సవము, రజతోత్సవము, నిలుచుచో ఆంధ్ర గ్రంథాలయముల మహాసభయొక్క తేదీ జరుప వీలును కలుగగలదు. వారి చిత్ర ప్రదర్శనము పరంగల్లును, ఆందలి పురాతన శిల్పములును ఆంధ్ర దేశీయులందరకును స్మరణీయములగు పవిత్ర రంగము ఇది పలువురకు కల్పింపగలము.

గ్రంథాలయ కార్య నిర్వాహకులకీ సూచన రచించిన నే, ప్రయత్నములు కొలదిగనో గొప్పగనో ఇప్పటి నుండియే ఆరంభము కావలయును. కార్య నిర్వాహకులు ఈ యంశము నాలోచింతురు గాక!

(ఒక భాషాభిమాని)

## ఖద్దరు పర్యటనము

(ఒక బి ఏ)

భారత ఇండస్ట్రియల్ కంపెని, లిమిటెడ్ హైద్రాబాదు—ఈ కంపెనియొక్క వాటాల (షేర్ల) విక్రయముకొరకును శ్రీయుత ప్రతాపరెడ్డి బి. ఏ. బి. యల్ గారితోకూడ గద్వాల అలంపూరు యిలాకాలో కొంత పర్యటనము సలిపియుంటిని. నాకు తోడ్పడిన సహాయమునకై పై కంపెనివారు కృతజ్ఞులై యుండవలసి యుందురు. మేమెచ్చట కొన్ని వాటాలు విక్రయింపకపోయినను వారికి ముందుకు ఖద్దరుద్యమము మీదకూడ యెంతయో పని జరుగ గలదని నమ్మకము కలదు.

శ్రీయుత ప్రతాప రెడ్డిగారింకను గ్రామములను కొన్ని పాఠశాలలను స్వంత ఖర్చుతో జరుపుచు గ్రామములకు యిక్కువ లాభము కలుగ జేయుచున్నారు. ఇట్టిమహనీయులు కొందరు జిల్లాపురములను స్థాపించి గ్రామములయందు మరదరకు వారి ప్రయత్నముల వలననే నొక నూతన చలనము కలుగు చున్నదని చెప్పుటలో అతి శయోక్తిలేదు. భగవంతుడు వీరి ప్రయత్నములకు జయము నిచ్చుగాక!

భారత ఇండస్ట్రియల్ కంపెని స్థాపింపబడి సుమారు మూడు మాసములు కావచ్చుచున్నవి. పై కంపెని నిబంధనలు యింతకుముందే గోలకొండ ఆంధ్రపత్రికలలో ప్రకటింపబడెను. నిజాము రాష్ట్రములో ఖద్దరుద్యమమును సక్రమముగా జరుప ప్రయత్నించుట కిదియే మొదటి సంస్థయని చెప్పవచ్చును. పై కంపెనికి మ్యానేజింగు జాజానా యేర్పాటు చేయబడిన వారింతవరకే ఐదారు సంవత్సరములనుండి సికింద్రాబాదులో ఖద్దరును తయారు చేయించుచున్నారు. ఖద్దరు నేరుగని యితర ప్రాంతములన్ని యభివృద్ధి గాంచి కీర్తి నందుచుండగా నిజాము రాష్ట్రములో నిట్టి యుద్యమమునకు తగిన వసతులుండియు దానిని యభివృద్ధి నొందకపోవుట మహా శోచనీయము. ఇట్టి కొరత నివారణ జేయుటయే గాక దీనివలన వచ్చు లాభముకూడ వాటాలు కొనువారికి పంచిపెట్టుటయే కంపెనియొక్క యుద్దేశ్యము. కావున శ్రీయుత ప్రతాపరెడ్డి మరియు సికింద్రాబాదులో శ్రీయుత కొత్త శ్రీ రాములుగారు ఎక్కువ దీనియభివృద్ధికి గాను సహాయము జేయుచున్నారో వలెనే సోదరులు స్వదేశాభిమానులందరును తమ స్నేహితులలో నేమి జిల్లాలో నేమి పై కంపెని వాటాలు విక్రయించి కంపెని యొక్క పనిని త్వరగా ప్రారంభించుటకు సహాయపడుదురు గాకయని ప్రార్థించుచున్నాడను.

## ఖిలేషాపురము

(స్వకీయ విలేఖరి)

### శ్రీరామనవమి

యుత్సవదినము రేయి ౯ గంటలనుండి ౧౧కు శ్రీయుత కోట్లపాటి నృసింహా రామయ్యగారిచే నుచేలో పాఖ్యాన హరికథా కాలక్షేపము చేయబడెను. తత్కథా శ్రవణార్థము ఇరువదిమంది శ్రోతలే వచ్చిరి. ౩౦౦ గృహసంఖ్యగల యీ గ్రామమున శ్రోతలు తెక్కింప గలుగునంత మందియేవచ్చుట మిక్కిలి శోచనీయాంశము. దీనిని బట్టి గ్రామమువారి యభిమానము తెలియుచున్నది. పిదప పురోహిత బ్రహ్మశ్రీ గారును, చెన్న శర్మను శ్రీరామచరిత్ర, భక్తి, ఆంధ్రోద్యమము మున్నగువాని గూర్చి గంటకాలము యుపన్యసించిరి.

### సిటీవసతి

ఈ గ్రామములో ఎద్దుల కరువుగ, ఒక్కటియుండక, పెద్దల శ్రావకులై అనాదికాలమున దయామయులచే వ ఎందొకటి నిలిపినట్టి రాణీగారి శ్రవించిన వాక్కుల చే భావము. ఆపదయును ఈ సంవత్సరము నిర్జలమైనది. ఉన్నట్టి నూతి పంచత్సరమునుండి శూన్యముగా కలుగుచు వచ్చుచున్నది. దయామయులైన దాతలు కొందరు తటాకపతుల కొరకు దానము నిచ్చి నిస్తరింపజేయ కోరుచున్నాము.

## పురపారిశుద్ధ్యము

ఇచట ఇంత పెద్ద గ్రామమైయున్నను మున్సిపాలిటీ సంఘములేను. ఏ బజారున చూచిన దేవరవృత్తులున్నాయి. ముందటి వానికి పోవుటకు దారిసుగా వచ్చుచుండినదో. ఇచట ఎప్పుడును గ్రామాధికారులు సభ జరుగును. అక్కడుండు స్త్రీలు పుత్రరత్నములను బడయుటకు కొండను దేగుదురు. అసంములో చెప్పలేని కష్టపడుచున్నారు. పురనారీశుద్ధత లేకుండుటచే నాల్గుమాసములనుండి మహామారి నూర్గురు బాలురను పొట్టబెట్టుకొని తృప్తినొందినది. దీనిగూర్చి గ్రామాధికారులు శ్రద్ధవహించిన బాగనియుండును.

## బ్రాహ్మణులచేవెట్టి

అందరు వెట్టిచేయు నీరేల దూసుకొన ఎవరిని మా గ్రామాధికారులు విస్తారులవెట్టి పట్టినారు. వీరింట్లలో రోగములురాని, కష్టదశలో నుండని, పెండ్లికాని, వీరేమైనసరి వారికట్లు విస్తళ్ళిచ్చిరేని తీరవలెను. లేకున్న పురోహితము చేసుకొనియుండు పనివాండ్ల నాపుదురు. ఇందుకు ఇనాం ఒక ఎకరంభూమి కలదు. అది ౧౦-౨ ఏండ్లనుండి ఫలించుటలేదు. ఫలించినా! తపమున కొకటైనా అందును పదిమాసములు పండి మిగులు పండుకొన వలెను. బోరున విలపించుచున్నారు. సర్కారు వారికైనను దీని తప్పించు వీలులేదా!

## కోదాడు

(ఒక విలేఖరి)

ప్రభవ సంవత్సర మాఘ శు॥ ౧౩ శుక్రవారం రోజున యీ గ్రామమునగల "శ్రీరామ మందిరము" నందు ఆశుకవిత్వమునకై సభసమావేశ మయ్యెను. స్థానిక పురవాసులును, గాలకవి శిరోమణి, ఆంధ్రవాజ్మయ మహోదధి, కావ్యనిధి, ఇత్యాద్యనేక బిరుదాంకితులును, అష్టావధానులునగు శ్రీమాన్ బూరుగడ్డ కందాల వెంకటరామానుజాచార్యులగారిచే ఆశువుగా పద్యములు చెప్పబడినవి. అందుగొన్ని సభ్యులు విచ్చిన అంశములపై చెప్పమని కోరినట్లు తెలిపిరి. వీరికవితా ధారణ, శైలి, మిక్కిలి బాగుండెను. గనది అవధానిగారు ఆశ్చర్యకరులో రంగనాయక పంచరత్నములు చెప్పిరి.

## కావలెను

గోలకొండ పత్రికా కార్యాలయమునకు ఇద్దరు తెనుగు కంపోజిటరులు కావలెను. దరఖాస్తుదారులు స్వయముగ మేనేజరుతో మాట్లాడవలెను. జీతము పనినిబట్టి యుండును.

మేనేజరు
గోలకొండ పత్రికాలయము
ట్రూపుబజారు
హైదరాబాదు

REG. No. N. 45.

REG. No. M. 2165


### గోలకొండ పత్రిక

ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను

సంవత్సరము చందా రు. ౭-౦-౦

అర్ధసంవత్సరము " " ౩-౧౨-౦

విడి పత్రిక ౦-౧-౬


శ్రీయుత

STAMP.

Printed and Published by K. Balakrishna Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.